# వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి....

**ప్రజావాణి కి 22 ఫిర్యాదులు... కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త :** ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అయిదు గ్యారంటీలతో పాటు ప్రజలు ఇచ్చిన ఇతర దరఖాస్తులు సంబంధిత శాఖాధికారులు, తహశీల్దార్లు తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, ఆన్లైన్ ద్వారా ఉన్న తహశీల్దార్లు దిశానిర్దేశం చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునకు ఒక కాపీ పంపిస్తూ మరో కాపీని జిల్లా కలెక్టర్‌కు ప్పించల్సిందిగా ఆదేశించారు. అంతే కాకుండా ఇటీవల జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు 5గ్యారంటీలతో పాటుగా వారికి సంబంధించిన ఇతరత్రా సమస్యలపై చాలా దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ వారు సత్వరమే పరిష్కరించి ఫిర్యాదు దారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. పరిష్కరించేందుకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కేవలం 22 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. జిల్లా అధికారులు, ఆన్లైన్ ద్వారా తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



బాధితులనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవినాయక్.. ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ..**



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసోమవారం సైతం వివిధరకాల సమస్యలపరిష్కారం నిమిత్తమై ప్రజలు వారి ఫిర్యాదులను సమర్పించినప్పుడు జిల్లా కలెక్టర్ ఆయా జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకుని ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆ దేశాలు జారీ చేశారు. మరికొన్ని ఫిర్యాదులకు సంబంధించి మండలాలలోని తహసిల్దార్లు, ఎంపిడిఓలతో మాట్లాడుతూ ఫిర్యాదు దారుల సమస్యను వివరిస్తూ ఫిర్యాదుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన సమస్య ల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా అన్ని స్థాయిలలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అందువల్ల ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, డిఆర్ఓ కెవివి రవికుమార్, జడ్పీ సీఈఓ జ్యోతి, డిఆర్డిఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు తదితరులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## డబల్ ఎంట్రీ ఓటర్లను వెంటనే తొలగించాలి..

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఓటరు జాబితాలో ఉన్న డబుల్ ఓట్లను తొలగించి, తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీడియా కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ధరణి, ఓటర్ల జాబితా, మీ సేవ కేంద్రాల ధరఖాస్తులపై తహసీల్దార్లు, ఆర్డీఓలతో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితా లిస్టులు పరిశీలించి ఫోటో, డబుల్ ఎంట్రీ ఇతర పొరపాట్లు లేకుండా ఓటర్ జాబితాను సరిచేయాలని సూచించారు. జిల్లాలో 9వేలకు పైగా ఓటర్ జాబితా పెండింగ్ ధరఖాస్తులు ఉన్నాయని వాటన్నింటిని నేటి సాయంత్రం లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నమోదు మరియు డిలీషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. చనిపోయిన వారి, ఇతర ప్రాంతాలకు మార్చుకున్న వారి ఓట్లను ఫామ్ 7 ద్వారా తొలగించాలని కలెక్టర్ సూచించారు. ధరణిపై వచ్చిన ధరఖాస్తులను తహసీల్దార్లు తమ పరిధిలోకి వచ్చే అంశాలను ఎప్పటికప్పుడు తహసీల్దార్లే పరిష్కరించాలన్నారు. తహసీల్దార్లు పరిష్కరించాల్సిన అంశాలు ధరఖాస్తు దారులు జిల్లా కార్యాలయానికి పంపకూడదని సూచించారు. మీ సేవ ద్వారా వచ్చే ధరఖాస్తులను వెంటనే పరిష్కరించి ధరఖాస్తు దారులకు అందించాల్సిన ధ్రువపత్రాలను వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారికి కావాల్సిన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, సి.సెక్షన్ తహసీల్దార్లు జాకీర్ అలీ తదితరులు ఉన్నారు.

## ఆడపిల్లలను ఉన్నత చదవులు చదివించాలి..



**గద్వాల ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త :** ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వలన సమా జంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలులో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం ఆధ్వర్యంలో ఈనెల 24న జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బాలికల సంరక్షణ కోసం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్య, పోషకాహారం, బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం వంటి సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దాం వారి బంగారు భవితకు పునాది వేద్దాం, స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం, ఆడపిల్లలను రక్షిద్దాం, చదివిద్దాం 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం మన మంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం అని కలెక్టర్ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి ముసాయి దాబేగం, డిఎంహెచ్ఓ శశికళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు..

**హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు..**



**కొత్తకోట, జనవరి22, ప్రభాతవార్త:** అయోధ్య రామ మందిరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా కొత్తకోట మండలం పామపురం గ్రామంలో రామాంజనేయ ఆలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పామపురం గ్రామంలో రాయిని పేట్ నాగన్న వారి మిత్రుల రైస్ మిల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రైస్ మిల్లు ప్రారంభించారు. అదేవిధంగా మిరాసిపల్లి చర్చి పాస్టర్ సతీమణి అనారోగ్యంతో ఉండగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం కల్పించారు. ఆ తర్వాత అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. విలియంకొండ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్స్ షాప్ ను ప్రారంభించారు. అనంతరం అప్పరాల, రామకృష్ణ పురం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రచాల యుగేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిమపల్లి, జిల్లా కార్యదర్శులు బోయజ్, కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, మిషేక్, జేసీబి రాములు, శేఖర్ రెడ్డి, శివ రాములు, గొల్లబాబు, ముస్తఫా, మెస్త్రి, శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి, బొందల ప్రశాంత్, అంజన్న, యాదవ్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి..

**అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**



**లింగాల, జనవరి 22 ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధి విద్యాలయంలో అంతర్జాతీయ బాలికలదినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ స్థాయిపోటీలు నిర్వహించగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన క్రీడ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ డివిజన్ స్థాయిపోటీల్లో లింగాల, బల్మూరు, అచ్చంపేట, ఉప్పునుంతల, పదర, ఉప్పునుంతల టీంతో కబడ్డి ఆడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలను ఎన్నుకుని ఆడాలని, అప్పుడే ఆరోగ్యంగా శారీరకంగా, దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులు మండల స్థాయి నుంచి జాతీయ క్రీడల్లో రాణించి ఎదగాలని కోరారు. గెలుపోటములకు కుంగిపోకుండా సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగమ్మ, మండల విద్యాధికారి చంద్రుడు, పాఠశాల ప్రత్యేక అధికారిణి శారద, ఎస్‌జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు, తహసిల్దార్ ఉమ, ఎంపిడిఓ గీతాంజలి, కో ఆప్షన్ సభ్యులు షఫీ, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడుకు చేతిలో తండ్రి హత్య..

**గొడ్డలితో తండ్రిని అతికిరాకంగా నరికి చంపిన కొడుకు...**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త:** కొడుకు చేతిలో తండ్రి హత్యకు గురైన సంఘటన వనపర్తి మండల పరిధిలోని చిన్నగుంటపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది... రూల్ ఎస్సై నాగన్న వివరాల మేరకు, అదే గ్రామానికి చెందిన తెలుగు బచ్చయ్య (60) కు ముగ్గురు కుమారులు.. ముగ్గురు కుమారులకు పెళ్లిళ్లు అయ్యాయి. ప్రతి సంవత్సరం తండ్రిని ఒకరు పోషించాలి. పెద్ద కుమారుడుకి తండ్రి బచ్చయ్యకు వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంలో పెద్ద కుమారుడు కురుమయ్య కోపంతో పక్కల నే ఉన్న గొడ్డలితో గొంతు నరికాడు. ప్రమాదంలో బచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. చిన్న కురుమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు.



తెలుగు బచ్చయ్య

# ఘనంగా శోభాయాత్ర..!



ఆలయాల్లో పూజలు చేస్తున్న మహిళలు



కోలాటాలు వేస్తున్న మహిళలు



బానసంచా కాలుస్తున్న శాంతికుమార్

**ఆకట్టుకున్న మహిళల కోలాటాలు**
**శ్రీరామ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు**
**ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం**

**జడ్చర్ల, జనవరి 22 ప్రభాతవార్త :** అయోధ్యలో శ్రీరామచంద్రుని ప్రాణప్రతిష్ట సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డులో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్ర లో రామలక్ష్మణ జానకి సమేతంగా వేషధారణల తో ఉన్న చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఎంప్లాయిస్ కాలనీ నుండి ప్రారంభమైన శోభాయాత్ర అయోధ్య నగర్ కాలనీ విద్యానగర్ కాలనీ, రంగారావుతోట, పద్మావతి కాలనీల మీదుగా సాగింది. అడుగడుగునా శ్రీ రామ నామ జపంతో పాటు భజనలు కోలాటాలతో కోలాహలంగా సాగింది. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితిరెడ్డి, రంజిత్‌బాబు, సూరి, నరసింహారావు, రాజేష్‌గౌడ్, భాస్కర్‌యలకంటి, మల్లేష్, కృష్ణయ్య, రాములు, మురళి, రత్నశేఖర్, నోముల కృష్ణయ్య, చలపతి, నారాయణగౌడ్, బాలస్వామి, కిట్టు, గోనెల రాధాకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

**మార్మోగిన శ్రీరామ నామస్మరణతో ..**

**వనపర్తి ప్రతినిధి, జనవరి22, ప్రభాతవార్త :** శ్రీ రామ జన్మభూమి అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా జిల్లా కేంద్రంలోని రామాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రీరామ నామస్మరణతో ఆలయాలన్ని మార్మోగాయి. సోమవారం ఉదయం నుండి ఆలయాల వద్ద శ్రీ సీతారామ విగ్రహాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రజలు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం మొత్తం కాషాయ జెండాలతో కళకళలాడగా ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు తమ తమ ఇండ్ల ముందు రంగుల హరివిల్లులు వేయగా కొన్ని చోట్ల అయోధ్య మందిరాన్ని ముగ్గులతో వేశారు. అనంతరం ఆలయాల వద్ద నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. అంతకు ముందు ఆలయాల వద్ద శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు సంబంధించి ప్రత్యేక దృశ్యరూపం ద్వారా నాయకులు, భక్తులు తిలకించారు.



## అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం..

**భారతీయులందరూ అదృష్టవంతులు..**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**
**మహబూబ్‌నగర్, హన్వాడ మండలంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త:** భారతీయులందరూ అదృష్టవంతులని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అయోధ్య రాముల వారి దేవాలయం ప్రాణ ప్రతిష్ట చేసుకుంటున్న శుభ సందర్భంలో మహబూబ్‌నగర్ పట్టణంలోని దేవాలయాల్లో సోమవారం జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం, అభిషేకాలు, ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలోని రామాలయంలో, భగీరథకాలనీ, హన్మాన్‌పుర, వీరన్నపేటలోని ఆంజనేస్వామి ఆలయంలో, టిడిగుట్ట రామాంజనేయ స్వామి దేవాలయంలో రాంమందిర్ చౌరస్తాలోని రామాలయంలో, రాంనగర్‌లో జరిగిన సీతారామ కళ్యాణంలోనూ పాన్‌చౌరస్తా వద్ద హైందవ శక్తిసేవా సమాజం నిర్వహించిన యజ్ఞం కార్యక్రమంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు సకల సుగుణాల ధర్మం న్యాయం మూర్తీవించితే అది అచ్చం రాముల వారి రూపమే అవుతుంది. సకల గుణాభిరాముడు మర్యాద పురుషోత్తముడు శ్రీరాముల వారి ఆలయ ప్రతిష్ట అయోధ్యలో నేడు జరుగుతున్న శుభ సందర్భంలో భారతదేశం మొత్తం కులమతాలకతీతంగా శ్రీరాములవారినామస్మరణ చేస్తూ తరలిస్తున్నారని ప్రతి ఒక్కరి ఇంటి పండగ వాతావరణం నెలకొందని తెలిపారు.



కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**మనిషిలో భక్తి గ్రామంలో**
**గుడి ఉంటే సమాజం బాగుంటుంది**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

మనిషిలో భక్తి, గ్రామంలో గుడి ఉంటే సమాజం బాగుంటుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హన్వాడ - మిగతా 2లో..

## ప్రతి ఒక్కరు శాంతియుత సంపన్న జీవితాన్ని గడపాలి..

- సృష్టిలో భగవంతుడొక్కడే...
- వసుదైవ కుటుంబం భారతీయ సాంస్కృతల ద్వారానే సాధ్యం
- బావాజీపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయ, ధ్వజస్తంభ ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** సృష్టిలో భగవంతుడొక్కడే... ఆయనకు కులమత భేదాలు లేవు. అందరు సమానమేనని నాగర్‌కర్నూల్, జడ్చర్ల ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, జనంపల్లిఅనిరుధ్‌రెడ్డి అన్నారు. తిమ్మాజిపేట మండలం బావాజీపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి, ఆంజనేయస్వామి, గణపతి, సుబ్రమణ్యస్వామి, నవగ్రహమూర్తులు, నాగ ప్రతిష్టదేవాలయం, ధ్వజస్తంభ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు కూచకుళ్లరాజేష్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డిలు హజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవళి శ్రేయస్సు కోసమే ఆలయాలను దర్శించాలన్నారు. సృష్టిలో దైవానుగ్రహం లేనిదే చీమ కూడా కుట్టదని పేర్కొన్నారు. మానవ విలువలు యొక్క పునర్ నిర్మాణం ద్వారా స్వేచ్ఛ రహిత సమాజం యొక్క అతని దృష్టి లక్షల మందిని స్ఫూర్తినిచ్చిందన్నారు. వారి యొక్క బాధ్యతలను విస్తృతం చేసేందుకు, పని వారికి సేవలనందించడానికి ప్రపంచంలోని అత్యంత ప్రధానంశమైన చాలెంజర్లకు నాన్ వాయిలెంట్ పరిష్కారాలను కొనగొనడానికి పని చేస్తుందన్నారు. వసుదైవ కుటుంబను భారతీయ సాంస్కృతి ద్వారానే సాధించడం సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు శాంతియుత సంపన్న జీవితాన్ని గడపడానికి ఒక పదం కుటుంబాన్ని ఊహించారన్నారు. గ్రామాల్లోని ప్రజలకు వ్యక్తిగత శిక్షణ అందిస్తూ ప్రపంచంలోని స్వచ్ఛంద ఆదరిత మానవ సంస్థ జీవిత కాలం వారికి అవకాశం కల్పిస్తుందని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధే భారత ప్రాజెక్టు యొక్క లక్ష్యమని, ప్రతి గ్రామంలో నైపుణ్యం పొందిన వారిని భాగస్వామిగా చేసుకొని గ్రామాభివృద్ధికి నిరంతరం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేలు

## సివిల్ సప్లై అధికారి కొండల్‌రావు బదిలి వేటు..

**వనపర్తిప్రతినిధి, జనవరి22, ప్రభాతవార్త :** గత కొంత కాలంగా జిల్లాలో సియంఆర్ రైస్, పిడియస్‌రైస్‌పై వస్తున్న కథనాలకు స్పందించిన సివిల్ సప్లైశాఖజిల్లా అధికారి కొండల్‌రావుపై బదిలి వేటు వేసినట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని రైస్‌మిల్లుల, అధికారుల పనితీరు మారని పక్షంలో మరికొందరిపై చర్యలను తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## ఎరవేస పట్టించారు..

**ఏసిబి అధికారులకు చిక్కిన జడ్చర్ల ఎక్సైజ్ సిఐ**



ఏసిబి అధికారులకు చిక్కిన ఎక్సైజ్ సిఐ బాలాజీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త :** పక్క పథకం ప్రకారం ఎక్సైజ్ సిఐ ఏసిబి అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే భూత్పూర్ మండలం పోతుల మడుగు గ్రామానికి చెందిన శ్రీహరి, శ్రీకాంత్, తిరుపతయ్యగౌడ్ ముగ్గురు గీతకార్మికులు టిఫ్‌టి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. అయితే సదరులైసెన్స్ కోసం జడ్చర్ల ఎక్సైజ్ సిఐ డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం. మొత్తం డబ్బులు రూ. 90వేలు డిమాండ్ చేయగా ఇప్పటికే రూ. వేలు సిఐకి ముట్టచెప్పారు. మిగతా డబ్బు ఇవ్వడానికి సోమవారం జడ్చర్ల ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకున్నారు. ముందస్తు పథకం ప్రకారమే ఎక్సైజ్ సిఐకి రూ.65 వేలు ఇస్తుండగా ఏసిబి అధికారులు రంగ ప్రవేశం చేసి పట్టుకున్నారు.

## పోలీసు జాగిలాలను పరిశీలించిన ఎస్పీ..



జాగిలాలను పరిశీలిస్తున్న ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త :** పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న పోలీస్ జాగిలాలు రూప, విక్కిలను ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించి వాటి పనితీరును కనుక్కున్నారు. ఈ సందర్భంగా డాగ్ హండ్లర్స్ కానిస్టేబుల్స్ రాజేశ్వర్‌రెడ్డి పరమేష్, రూప అనే జాగిలము బాంబులు, బందుపాతరలు పట్టుకోవడం జరుగుతుందని విక్కి జాగిలము మత్తపదార్థాలు నార్కోటిక్ డ్రగ్స్ మొదలైనవి పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. వీటి సర్వీసు 10 సంవత్సరాలు ఉంటుందని ఎస్పీకి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం తప్పకుండా చేయించాలని అలాగే, జనసామర్థ్యం గల ప్రదేశాలు ప్రధాన చౌరస్తా బస్టాండ్, రైల్వే స్టేషన్ ఏరియాలలో ఏరియాలలో తనిఖీలు నిర్వహించాలని వాటికి ప్రత్యేకమైన షెడ్యూల్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వాటికి క్రమం తప్పకుండా ఫుడ్ క్వాలిటీతో అందించాలని, 26 జనవరి సందర్భంగా జాగిలాలతో ప్రత్యేక ప్రోగామ్స్ డెమో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ఐ శేఖర్‌బాబు, ఆర్ఎస్ఐ శివశంకర్, డాగ్ అండ్లర్స్ కానిస్టేబుల్స్ రాజేశ్వర్‌రెడ్డి, పోలీసు జాగిలాలు రూప, విక్కిలు ఉన్నాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలను తీసుకోవాలి...

**జాతీయ ఓటర్ల , గణతంత్ర దినోత్సవ వేడుకలపై అధికారులతో కలెక్టర్ సమావేశం**
**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు చర్యలను తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి సమావేశ మందిరంలో జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం, 26 గణతంత్ర వేడుకల కార్యక్రమాల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులకు భాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. జాతీయ పతాకావిష్కరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరిగే విధంగా చూడాలని నోడల్ అధికారిగా ఆర్డీవోకు భాధ్యతలు అప్పగించారు. ప్రముఖులకు, స్వాతంత్ర్య సమరయోధులకు ఆహ్వానం పంపించే విధంగా కలెక్టరేట్ ఏవో కు భాధ్యతలు అప్పగించారు. వేదిక, బ్యారికేడింగ్, మైక్ సిస్టం భాధ్యతలను రోడ్లు భవనాల శాఖ అధికారికి, పారిశుద్ధ్యం తాగునీరుకు మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు. ఆయా సంక్షేమశాఖల నుండి స్టాల్‌లు ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకునే విధంగా జాతీయ భావం ఉట్టిపడే విధంగా ఉండాలని ఇందుకు ఒక కమిటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఉదయాన్నే ప్రభాత భేరి జరగాలని అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో విద్యార్థులు పరేడ్ గ్రౌండ్‌కు విచ్చేసి విధంగా చూడాలన్నారు. విద్యార్థులు, జిల్లాలోని ప్రముఖులు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, భారి సంఖ్యల్లో ప్రజలు హాజరుకావాలని కోరారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమైన కూడళ్లు, మూడు రోజుల పాటు విద్యుత్ దీపాలతో అలంకరించే విధంగా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా జనవరి 25వ తేదిన జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, సిబ్బంది అందరు ఐడిఓసిలో ప్రతిజ్ఞ తీసుకునే విధంగా చర్యలను తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ఓటరు అవగాహన ఫోరం ఏర్పాటు చేసుకోవాలని, 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, తప్పకుండా ఓటు వేయడం, రాజ్యాంగం కల్పించిన హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫోరం పని చేయాలని సూచించారు. కొత్తగా ఓటరు నమోదు అయిన వారికి, సీనియర్ ఓటర్లకు సన్మానం చేసే విధంగా చూడాలని సూచించారు. అధికారులు, ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ తిరుపతి రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమావేశానికి హాజరైన అధికారులు

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

**జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి**



ప్రజావాణి కార్యక్రమాలో పాల్గొన్న ఎస్.పి

**వనపర్తి టౌన్, జవనరి 22, ప్రభాతవార్త:** శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్దితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా, ఎస్పి రక్షిత కెమూర్తి అన్నారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి. రక్షిత కె మూర్తి, ఐపిఎస్, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్క రించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. సోమవారం జిల్లా నలుమూలల నుండి మొత్తం 02 ఫిర్యాది దారులు రావడం జరిగినది. భార్యాభర్తల ఫిర్యాదులు 02 భూ తగాదా ఫిర్యాదులు 02.

## అయోధ్యకు వెళ్లిన పేట వాసులు..

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 22 ప్రభాతవార్త :** జిల్లాకు చెందిన పలువురు యువకులు ఆదవాయం అయోధ్య నగరానికి బయలుదేరి వెళ్లారు. తీర్థయాత్రలో భాగంగా చివరిరోజు అయోధ్య నగరానికి చేరుకుంటున్నట్లు వారు తెలిపారు. నారాయణపేట గొడుగుగేరి అభయాంజనేయ స్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి ఆదివారం ఉదయం విజయవాడ, అరుణాచల్‌ప్రదేశ్, వారణాసి మీదుగా చివరి రోజు అయోధ్య నగరానికి చేరుకుంటున్నట్లు వారు తెలిపారు. దాదాపు 20 రోజుల తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి నారాయణపేటకు వస్తున్నట్లు వారు తెలిపారు. ఈ తీర్థయాత్రలో బయలుదేరిన వారిలో అంబదాసు, శివకుమార్, మహేష్, శ్రవణ్, నరసింహ, శ్రీనివాస్, ప్రభాకర్, వెంకటేష్‌లు ఉన్నారు. భవ్యమైన రామమందిరం చూడడంతో తమ జన్మ సార్థకం అవుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.



## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు..

### 13 మందిని పట్టుకొని కేసు నమోదు చేసిన పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 22 ప్రభాతవార్త :** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిన్నారం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 13 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ. 29,760, 13 సెల్‌ఫోన్లు, 08 బైక్‌లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై హరి ప్రసాద్ మాట్లాడుతూ డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.



## కుమ్మరి ఆంజనేయులు కుటుంబానికి ఆర్థిక సహాయం..

**వనపర్తి ప్రతినిధి,జనవరి 22, ప్రభాతవార్త :** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో కుమ్మరి ఆంజనేయులు కోడె ఎద్దుల మీద ఆధారపడి జీవిస్తున్న వారి దురదృష్ట వశాత్తు ఇటీవల ఎద్దులు చెరువులో పడి చనిపోయాయి. విషయం తెలుసుకున్న జిల్లా కేంద్రానికి చెందిన ఎర్వ సాయి యాదవ్ తెలుసుకుని వారి కుటుంబానికి రూ 10వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్సాయస్థితిలో ఉన్నవారికి ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే సహా యం చేయడానికి ముందుకు వస్తానని ఆయన తెలిపారు. సురేష్, అంజి, చంద్రశేఖర్, యాదగిరి, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ అత్మీయసమ్మేళనం..

### హాజరుకానున్న ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్‌రెడ్డి

**దేవరకద్ర,జనవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ముఖ్యనాయకుల,కార్యకర్తల అత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దరాజమూర్ అంజిల్‌రెడ్డి తెలిపారు.అయన సోమవారం మాట్లాడారు. స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో ఉదయం 10లకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డితో పాటు ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు.అలాగే మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరు అవుతారన్నారు. కావున ఈ సమావేశానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అనుబంద సంఘాల నాయకులు,యూత్,మైనార్టీ నాయకులు అధికసంఖ్యలో హాజరుకావాలని అంజిల్‌రెడ్డి కోరారు.



## పాలెం పంపు హౌస్ వద్ద నెలకొన్న నీటి ఎద్దడిని తీర్చాలని జిల్లా కలెక్టర్‌కు వినతి..

**కొత్తకోట,జవనరి 22,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి త్రాగునీరు అందిస్తున్న పాలెం పంపు హౌస్ వద్ద నెలకొన్న నీటి ఎద్దడిని తీర్చాలని కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం జయమ్మ మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్,ఎరుకలి తిరుపతయ్యలు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్‌కి వినతి పత్రం సమర్పించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వనపర్తి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్,మున్సిపల్ వైస్ చైర్మన్ బబీసం జయమ్మలు పాలెం పంపు హౌజ్ వద్ద ఏర్పడిన త్రాగునీటి ఎద్దడితో కొత్తకోట మున్సిపా లిటీ ప్రజలు 20 శాతం ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వివరించగా వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి కానాయపల్లి శంకర సముద్రం తూం నుండి నీరు వదిలి పాలెం బావిని ఇంతకుముందు మాదిరిగా నింపి పాలెం పంపు హౌజ్ నుండి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడిని తీర్చుతామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.



## మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో జిల్లా ర్యాంకు సాధించిన వీపనగండ్ల విద్యార్థి బి.చరణ్

**వీపనగండ్ల,జనవరి 22,ప్రభాతవార్త :** శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత సంబరాలలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో...వీపనగండ్ల మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలకు చెందిన బి చరణ్ తేజ ఇంగ్లీష్ మీడియంలో ద్వితీయ స్థానంలో ప్రతిభను చాటడం జరిగిందని వీపనగండ్ల జడ్పీహెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆ విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి గణిత శాస్త్రి ఉపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ...జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభను చాటిన పాఠశాల విద్యార్థి చరణ్ తేజ ఈ నెల 29న రాష్ట్రస్థాయిలో నిర్వహించే మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో విజయం సాధించుటకు ప్రత్యేక శిక్షణను అందజేయుటకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అయితే ప్రధానంగా ఉపాధ్యాయులు దృష్టి పెట్టి విద్యార్థులపై శ్రద్ధ కనబరి స్తే విద్యార్థులు ఎంతవరకైనా తమ ప్రతిభను చాటుకునే అవకాశం ఉంది అని గ్రామస్తులు ఈ సందర్భంగా సంతో షాన్ని వ్యక్తం చేస్తున్నారు వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల మొదటి నుండి విద్యార్థులు తమ ప్రతిభను కనబరిస్తూ క్రీడల్లో కానీ చదువుల్లో కానీ నేటి మేటిలుగా ముందుంటున్నారని ఉపాధ్యాయులు సంతోషిస్తునాననరు. ప్రాథమిక స్థాయి నుండి విద్యను బలోపేతం వీపనగండ్ల పాఠశాలలో చేయడం జరుగుతుందని ఈ ఉరవడిలోనే విద్యార్థులు జిల్లా రాష్ట్ర స్థాయి వరకు వారి వారి పాఠ్యాంశాలలో ప్రతిభను కనపరచడం జరుగుతుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు.



# శ్రీరామ..జయరామ జయజయ..జయరామ..!

### - గ్రామాలలో మారుమోగిన శ్రీరామస్మరణ - భక్తిపారవశ్యంతో పులకింత





దేవరకద్రలో పూజలు చేస్తున్న డికే అరుణ



కోయిల్‌సాగర్‌లో పూజలు చేస్తున్న గ్రామస్థులు



చిన్నరాజమూర్‌లో పూజలు చేస్తున్న పురోహితులు

**దేవరకద్ర,జనవరి 22 ప్రభాతవార్త:** అయోధ్యలో అపూర్వఘట్టం ఆవిష్కృతమవుతున్న వేళ..రామజన్మభూమిలో నూతనంగా నిర్మించిన మందిరంలో బలరాముడు కొలువుదీరుతున్న వేళ..దాదాపు 500 ఏళ్ళ కల సాకారం అవుతున్న తరుణంలో దేవరకద్ర మండలం లోని ప్రతి గ్రామం సోమవారం భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. ఎక్కడ చూసిన రామమయం కనిపించింది.చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు భక్తిభావంతో తన్మయం చెందారు.దీంతో శ్రీరామనాస్మరణ మారుమోగింది.ప్రతి రామాలయం,ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు ప్రతి దేవాలయం రామనామ తారకమంత్రంతో హోరెత్తిపోయింది.దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో సీతారామ కళ్యాణమహోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు.సాంప్రదాయరీతిలో ఈ పవిత్ర ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.అలాగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు.అలాగే స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కూడ పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలి పూజలు**

దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో సోమవారం బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె దేవాలయంలో జరిగిన పలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అర్చకుడు సంజీవ్‌కుమార్ ఆమెకు ప్రసాదాన్ని అందజేశారు.అలాగే ఆశిర్వచనం పలికారు.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాలలో హోరెత్తిన రామనామస్మరణ..**

దేవరకద్ర,కౌకుంట్ల మండలాలలోని వివిద గ్రామాలలో సోమవారం రామనామం హోరెత్తిపోయింది.ఆయా దేవాలయాలలో సీతారాముల కళ్యాణమహోత్సవాలతో పాటు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.కౌకుంట్ల మండలం పుట్టపల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకుడు మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే దేవతామూర్తుల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కోయిల్‌సాగర్,పెద్దగోప్లాపూర్, కౌకుంట్ల,పేరూర్, జీన్గరాల,గోపన్‌పల్లి,చౌదరపల్లి,లక్ష్మీపల్లి,డోకూర్,నాగారం,పెద్దరాజమూర్,చిన్నరాజమూర్ తదితర గ్రామాలలోని దేవాలయాలలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పుట్టపల్లిలో దేవతామూర్తులకు పూజలు చేస్తున్న భక్తులు



దేవరకద్రలో అయోధ్య ముగ్గును వేస్తున్న మహిళలు



వాసవిమాత ఆలయంలో భక్తుల పూజలు

# విజయవంతంగా ఎబివిపి యువజన క్రీడోత్సవాలు..

**నేతాజీ జయంతి సందర్భంగా**

**పాఠశాల కళాశాల విద్యార్థులకు కబడ్డి పోటీలు**

**జాతీయ మహాపురుషుల జీవితాల నుండి స్ఫూర్తితో**

**ఎన్నో విజయాలు సాధించాలి**

**ఎబివిపి పూర్వ నాయకులు చిట్యాల ఆంజనేయులు**

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 22 ప్రభాతవార్త :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని అచల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 21న ఆదివారం ఉదయం ప్రభుత్వ కళాశాల మైదానంలో పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు కబడ్డి పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పెద్దలచే నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎబివిపి పూర్వ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ జననం తప్ప మరణం లేని గొప్ప యోధుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. దేశంకోసం తమ ప్రాణాలు సైతం తృణప్రాయంగా సమర్పించిన గొప్ప త్యాగజీవి నేతాజీ అని నేటి యువత వారి జీవితం నుండి ఎంతో స్ఫూర్తి పొందవచ్చని ఆ దిశగా ప్రయత్నం చేసి జీవితాన్ని విజయపథంలో నడిపించాలని కోరారు. క్రీడలు మానసిక, శారీరక వికాసాన్ని కలిగిస్తాయని ప్రతి ఒక్కరు ఆటల్లో పాల్గొనాలని క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి జయాపజయాలను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని కోరారు. అనంతరం బిజెపి నాయకులు కొండయ్య, విశ్రాంతి పిఈటి గోపాలంతో కలిసి ఎబివిపి నాయకులు క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటలు ప్రారంభించారు. ఉన్నత పాఠశాల స్థాయిలో శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులకు మొదటి బహుమతి రాగా కళాశాల స్థాయిలో స్కాలర్స్ జూనియర్ కళాశాల కాలేజీ విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుపొందాలని నిర్వాహకులు తెలిపారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించే నేతాజీ జయంతి వేడుకలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు వినయ్, వంశి, బిజెపి నాయకులు కల్లూరి నాగప్ప, కల్లూరి నాగప్ప, కర్నిస్వామి, నిచల్, రాజు, శరణ్, పీఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు



కీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

## వాహదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:ట్రాఫిక్ పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త :** ట్రాఫిక్ పోలీసులు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు, పెండింగ్ చలాన్లపై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలకు పెండింగ్‌లో ఉన్న చలాన్లను జనవరి 31వ తేదీ వరకు రాయితీ పొడిగించడం జరిగింది. కావున వాహనదారులు వెంటనే చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన రాయితీని అందరు సద్వినియోగం చేసుకోవాలని వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్‌పై ఇద్దరికి మించి ప్రయాణించరాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను కూలీలను ఎక్కించుకోరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్‌లను ఎక్కించుకోవాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని,ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తిరుపతి, భగవంతు, దేవేందర్ పాల్గొన్నారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## దేవరకద్రలో ఘనంగా శేఖ్ మొహియొద్దీన్ బాబా గంధోత్సవం..

### - కొనసాగుతున్న ఉర్సుఉత్సవాలు

**దేవరకద్ర,జనవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ ఏరియాలోని హజ్రత్ శేఖ్ మొహియొద్దీన్ బాబా ఉర్సు వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి సాహెబ్ గంధోత్సవాన్ని అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి, ప్రతి ఏడాది సాహెబ్ ఉర్సువేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ సాహెబ్ 39వ ఉర్సు వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాహెబ్ దర్గాలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గుసూలె షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాహెబ్ దర్గాపై పూలఛాదర్‌లు కప్పి ప్రత్యేక ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్గా సజ్జాదెనషీన్ మొహ్మద్ మక్దూమ్‌బాబా అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. చాలామంది ఇదే విధంగా దర్గాపై పూలఛాదర్‌లు కప్పి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఫాతెహాలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు వివిద ప్రాంతాలనుండి భక్తులు,సాహెబ్ మురీద్‌లు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఉర్సులో భాగంగా ఖత్మేఖురాన్ తదతర కార్యక్రమాలను నిర్వహించారు.



దేవరకద్రలో గంధాన్ని తీసుకవస్తున్న భక్తులు

## బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలికి ఘనసన్మానం

**దేవరకద్ర,జనవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణను బిజేపి నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకద్రకు వచ్చిన సందర్భంగా ఆమెకు బిజేపి నాయకులు ఘనస్వాగతం పలికారు.అలాగే కొండప్రశాంత్‌రెడ్డిని కూడ బిజేపి నాయకులు సన్మానించారు.అనంతరం ఆమె దేవరకద్రలో జరిగిన పలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవన్న,చంటి,రాజు.మణిదీప్, అంజి,నాగిరెడ్డి,సత్యం, కృష్ణంరాజు,అరుణ్‌కుమార్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం..

### మొదటి పేజీ తరువాయి భాగం..

మండలంలోని హన్వాడ,వేపూర్,రామన్నపల్లి గ్రామాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ అయోధ్యలో జరుగుతున్న దేవాలయ ప్రతిష్టాపన మాత్రమే కాదని భారతదేశ ప్రతిష్ట అని ఆయన చెప్పారు.కులమతాలకతీతంగా ఈరోజు భారతదేశంలో ఒక చారిత్రకమైన వేడుకను ఘనంగా అందరు కలసి మెలిసి జరుపుకోవడం ఎంతో శుభ పరిణమమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టంకరి కృష్ణయ్య, బుచ్చన్న,శ్రీనయ్య,వేముల కృష్ణయ్య,యాదిరెడ్డి,లోక్‌నాథ్‌రెడ్డి, యాదయ్య,రాజు, సుధాకర్, వెంకట్‌రెడ్డి, కమ్మరి లక్ష్మినారాయణ, సత్యమ్మ, వెంకట్రాములు, శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, గోవిందమ్మ, ఆంజనేయులు, చంద్రయ్య, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా జియంఆర్ గెలిచినందుకు కురుమూర్తిస్వామికి మొక్కులు

**దేవరకద్ర,జనవరి22 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా జి.మదుసూధన్‌రెడ్డి గెలిచినందుకు సోమవారం దేవరకద్ర మండలం గోపన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ కాంగ్రేస్ పార్టీ నాయకుడు చిన్నచింత కుంట మండలంలోని శ్రీకురుమూర్తి స్వామి వారికి మెట్టు మెట్టుకు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకొన్నారు.గోపన్‌పల్లి గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రేస్ అభ్యర్థి జి.మదుసూధన్‌రెడ్డి గెలిస్తే శ్రీ కురుమూర్తి స్వామి వారికి మెట్టు మెట్టుకు టెంకాయలు కొట్టి మొక్కులు సమర్పిస్తానని అప్పట్లో మొక్కుకొన్నారు. అయితే ఎమ్మెల్యేగా మదుసూధ న్‌రెడ్డి గెలిచినందుకు ఆ దేవస్థానం వద్దకు వెళ్ళి మెట్టు మెట్టుకు టెంకాయలు కొట్టి కుమ్మరి రాంబాబు తమ మొక్కులు తీర్చుకొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి,వరుణ్ రెడ్డి, కోట్ల భగవంతురెడ్డి,బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



## కే లో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్స్ లీగ్ పోటీల్లో వనపర్తికి 4స్వర్ణ పథకాలు

**వనపర్తి టౌన్,జనవరి 22,ప్రభాతవార్త :** ఈ నెల 20,21 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలోని బాక్సింగ్ హాల్ లో కే లో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్స్ లీగ్ పోటీలను తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీల్లో వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొనగా వనపర్తి జిల్లా నుండి గోజురియో కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ చెందిన నలుగురు విద్యార్థినిలు నాలుగు స్వర్ణ పథకాలు సాధించారు వారిలో 37 కేజీ పాయింట్ ఫైవ్ విభాగంలో దాసరాజు అనన్య 42 కేజీ పాయింట్ ఫైవ్ విభాగంలో సింగారపు ఝాన్సీ 46 కేజీ హార్డ్ స్టైల్ విభాగంలో కేతావత్ రేణుక 55 కేజీ పాయింట్ ఫైవ్ విభాగంలో దుప్పల్లి కీర్దన వీరు స్వర్ణ పథకాలు సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీ ఐపిఎస్ అనిత కే లో ఇండియా ప్రధానం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామంజనేయులు సెక్రటరీ మహిపాల్,ఉపాధ్యక్షులు కరట శేఖర్,నర్సింగ్ రావు విద్యార్థులను,అభినందించారు.ఈ కార్యక్రమంలో గుజూరియో కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ సీనియర్ విద్యార్థులు ఎం శివకృష్ణ యాదవ్ ఎస్ వరుణ్ ఎం త్రినాథ్ లు పాల్గొన్నారు.




స్వర్ణ పథకాలు సాధించిన గోజురియో కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ చెందిన నలుగురు విద్యార్థినిలు

## రామనామస్మరణతో మారుమోగిన ఆలయాలు



కరసేవకులను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 22 ప్రభాతవార్త:** అయోధ్యలో బలరాముడి విగ్రహా ప్రతిష్టాపన నిర్వహించడంతో మం డల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి, వీరభద్ర, పాండురంగనాయక, బ్రహ్మగిరి దేవాలయాల్లో మంగళవారం భక్తు లు ప్రత్యేక పూజలు నిర్వహించిన భజనలు,కీర్తనలు పాడారు. ఈ సంద ర్భంగా గత 32 సంవత్సరాల క్రితం అయోధ్యకు తరలివెళ్లిన కరసేవకులు యెన్నం విజయేందర్‌రెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, వెంకటయ్యలను శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్ర సాదాలను అందించారు. వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి బంగారు శృతి. గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీటీసీ ఉమా విజయేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా మండల పరిధిలోని పెద్దాపూర్, రాచూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో శ్రీరాముడి విగ్రహా ప్రతిష్ట వేడుక కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పు ఆంజనేయులు, శశిపాల్‌రెడ్డి, నక్కరకంటి శ్రీనివాసులు, వేణుగోపాలాచారి,శ్రీధర్, ఉప సర్పంచ్ నిరంజన్, ఎర్ర శ్రీను ముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, పుల్లయ్య, వెంకటేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**ఇటిక్యాల జనవరి22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోదండ రామాలయంలో సోమవారం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అయోధ్యనగరము రామ జన్మభూమిలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టగాభక్తులు పెద్ద సంఖ్యలోహజరయ్యారు. ఆలయ అర్చకులుసీతారాముల కళ్యాణం నిర్వహించారు. హజరైన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలిపారు.



సీతారాముల కళ్యాణం జరుపుతున్న అర్చకులు

**ఆలయాలలో ప్రత్యేక పూజలు:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో రామ జన్మ భూమి పుణ్యక్షేత్రంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఊరూరా ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి రామ నామ స్మరణం జపించారు. అదే విధంగా జై శ్రీరామ్ అంటూ భక్తులు , యువత శ్రీరాముని కొలిచారు. సోమవారం అయోధ్య నగరంలో మేషలగ్నం అభిజిత్ ముహూర్తంలో శ్రీరామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. అయోధ్యలో రామ మందిరం ప్రారంభం కావడంతో రామభక్తులు అతి పెద్ద పండుగగా నిర్వహించారు. గ్రామాలలోని ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఇళ్లను శుభ్రం చేసుకుని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. 500 ఏళ్ల నాటి రామ మందిరం ప్రారంభోత్సవం కావడంతో భక్తుల కళా నెరవేరడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



**నారాయణపేట ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా అయో ధ్య రామ మందిరంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఊరు, వాడ ఏకమై వైభవంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో పెద్దఎత్తున ఊరేగింపులు,ర్యాలీలు, భజనలు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వ హించారు. మండల కేంద్రంలోని న్యూ మారుతినగర్, హనుమాన్ కాలనీలో వెలిసిన శ్రీభూలక్ష్మమ్మ ఆలయంలోతెల్లవారుజామున ఆరున్నరగంటల ప్రాంతంలో అమ్మవారికి అలంకరణ,అభిషేకంఅనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. 11 గం.ల ప్రాంతంలో రాముల వారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు.

**పాన్‌గల్,జనవరి 22,ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీరామ చంద్రుని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఆలయాల్లో హైందవులు రామనామ జపంతో భక్తులు పులకించిపోయారు. మండల కేంద్రంతోపాటు, చిక్కేపల్లి గోప్లాపూర్,కేతేపల్లి, కొత్తపేట మహమ్మదాపూర్ రేమద్దులశాఖాపూర్ కదిరేపాడు తదితర గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలోని రామాలయంలో పురో హితులు వాసుశర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భజనలు కోలాటాలతో,స్వామివారిని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్‌రెడ్డి సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి ఎంపీటీసీ హై మావతి సీతారామాంజనేయ ఆలయ కమిటీ అధ్య క్షుడు రాము యాదవ్ ఉపాధ్యక్షుడు రవికుమార్ రెడ్డి,ఆలయ ప్రహరీ గోడ, గర్భగుడి నీర్మాన దాత కరకాల రమేష్‌రెడ్డి కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి భూపతిరావు గ్రామ పెద్దలు బ్రహ్మయ్య బాలస్వామి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు,నరేష్ రెడ్డి,వెంకట్ స్వామి రామక్రిష్ట తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు అన్నదాన కార్యక్రమం

**నారాయణపేట ప్రతినిధి,జనవరి22 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మండల పరిధిలోని స్థానిక చెరువుకట్ట సమీపంలో చకెర హనుమప్ప దేవాలయంలో కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య రామమందిరంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టసందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కారంపొడి శ్రీనివాస్, బొంబాయి అంజన్ ప్రసాద్, సురెందర్, శ్రీను, టీచర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీవర్షగిరి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మహబూబ్‌నగర్,జనవరి 22 ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని 35వ వార్డు న్యూమోతినగర్‌లో శ్రీ వర్షగిరి ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని ప్రైవేట్ స్కూల్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్ సతీమణి రుక్మిణి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వాముల వారి మూర్తులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య స్కూల్ రవి, రాములు యాదవ్, సీకూరి యాదగిరి, డిజె నరేష్, పిల్లి రమేష్, రమేష్,నర్సింలు, రాజు, నరేష్, శంకర్, తిరుమలేష్, రమేష్, మల్లయ్య, నవీన్, జగన్,శివ,దినేష్,శ్రీనాథ్,అంజమ్మ,వెంకటేష్, కృష్ణ, మహిళలు రాములమ్మ, ఆండాలమ్మ,లక్ష్మి,రాణి, తిరుమలమ్మ, అంజమ్మ,తులసి, రాణి, జ్యోతి వార్డు సభ్యులు పాల్గొన్నారు.





పూజా కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు, మహిళలు, చిన్నారులు

## కల్వకుర్తిలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

**- డివిజన్ స్థాయి కేజీబీవీ క్రీడోత్సవాల ప్రారంభం**

**కల్వకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** మహిళా, శిశు సంక్షేమ శాఖ సీనియర్ సిటిజన్స్, డిజేబుల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో (బేటి బచావో–బేటి పడావో) జాతీయ బాలిక దినోత్సవాన్ని కల్వకుర్తి సీడీపీఓ వెంకటమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కేజీబీవీ విద్యార్థినులకు డివిజన్ స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంఈఓ బాసు నాయక్, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞాన్, జీఈసీఓ సూర్య చైతన్యలు హజరయ్యారు. క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సీడీపీఓ వెంకటమ్మలు క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడా రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, క్రీడల వల్ల శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. క్రీడలు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయని, ప్రస్తుత కాలంలో శారీరక శ్రమ తగ్గిపోయిందని, శ్రమను పెంపొందించడంలో క్రీడలు ఎంతో తోడ్పడుతాయన్నారు.అనంతరం బేటి బచావో–బేటి పడావో పోస్టర్లను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఓ రమాదేవి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పద్మ, లక్ష్మి, అరుణ, జ్యోతి, అశ్విని, రషీదా, రేణుక, మల్లీశ్వరి, ఐసీపీఎస్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్ హుస్సేన్, కల్వకుర్తి డివిజన్ పరిధిలోని కేజీబీవీ ఎస్ఓలు, విద్యార్థినులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



బేటి బచావో-బేటి పడావో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

**గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం. రామునాయక్**

**కోయిల్‌కొండ,జనవరి 22 ప్రభాతవార్త:** గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని రాజునాయక్ తండాకు చెందిన ఎం. రామునాయక్‌ను నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను గిరిజన ఆదివాసి రాష్ట్ర కో ఛైర్మన్ బెల్లయ్యనాయక్ అందజేశారు. గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎంపికైన ఎం. రామునాయక్ సోమవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవిందర్ అధ్యక్షతన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం నాకు సముచిత స్థానం కల్పించిందన్నారు. గిరిజనులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకముంచి నాకు ఇంతటి బాధ్యతను అప్పజెప్పిన పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి వచ్చేలా కృషిచేసిన రాష్ట్ర గిరిజన ఆదివాసి కో ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా అధ్యక్షులు లింగం నాయక్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డికి నియోజకవర్గ ఇంఛార్జి కుంభం శివకుమార్‌రెడ్డికి,మండల కాంగ్రెస్ పార్టీ నేతలందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**శివకుమార్‌రెడ్డికి సముచిత స్థానం కల్పించాలి:** నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కుంభం శివకుమార్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవిందర్, గిరిజన ఆదివాసి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. రాము నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో నడిపించి కార్యకర్తలకు అండగా నిలిచిన శివకుమార్‌రెడ్డికి రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంకిళ్ల ఎంపిటిసి మహెందర్ నాయక్, చింతల్ తండా సర్పంచ్ రఘునాథ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండి నాగరాజు,పేట సోషల్ మీడియా కన్వీనర్ ఎం. రామస్వామి, రవినాయక్, రమేష్‌నాయక్, నందు, లిమ్యానాయక్ పాల్గొన్నారు.



రాము నాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## సామాజిక సేవలో లయన్స్‌క్లబ్‌ది ప్రత్యేక పాత్ర

**కల్వకుర్తి, జనవరి22 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ది కల్వకుర్తి ప్రత్యేక పాత్ర అని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్‌బాబు, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రవిత పుణ్యస్థలం అయినా అయోధ్యలో 500 సంవత్సరాల అనంతరం అన్ని సమస్యలను పురస్కరించుకొని శ్రీరామచంద్రుడి ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొనిలయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ స్రవంతి దంపతుల సహకారంతో400 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను లయన్స్‌క్లబ్ ద్వారా నిర్వహించాలని సూచించడంతో పాటు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి గోవిందు శ్రీనివాస్, సభ్యులు కిషన్, రవిగౌడ్, సతీష్, ఉప్పు ఆంజనేయులు, మాచిపెద్ది అశోక్, దుగ్గి అశోక్,జూలూరు ప్రకాష్,కొండూరు కృష్ణయ్య, రమాకాంత్‌రెడ్డి, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.





అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట అందరికి ఆనందమే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** మానవళి మనుగడ ఆధారంగా భావించే దేవుడు శ్రీరాముడు అలాంటి ఆయన విగ్రహం ప్రతిష్టించడం అందరు ఆనందంగా, గర్వంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. సోమ వారంజిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ముందుగా న్యాయ వాదులు తాము చేసిన కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా న్యాయవాదులు తమ అనుభవాలను పంచుకోవడం బాగుంటుందన్నారు. కార్యంలో మన బార్ నుంచి సీనియర్ న్యాయవాదులు పాల్గొ న్నారని, అప్పటి రోజుల్లో మేము చదువుకుంటున్న రోజులు అని చాలా వ్యక్తుల ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట జర గడం ప్రతి ఒక్కరికి చాలా ప్రత్యేకమైన రోజుగా భావిస్తున్నామన్నారు. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కోసం మేము జైలుకు వెళ్లిన విషయాలు గుర్తు చేసు కుంటే చాలా గర్వంగా ఉందని బార్ కౌన్సిల్ సభ్యులు కే.హన్మంత్‌రెడ్డి అన్నారు. భారతదేశమే కాకుండా ప్రపంచ మానవళి ఒక్కసారిగా గర్వపడేలా విగ్రహ ప్రతిష్టలు నిర్వహించడం అందరికి ఆనందంగా ఉందన్నారు. అనంతరం విగ్రహ ప్రాణ ప్రతిష్ట కరపత్రాలను పంపిణీ చేశారు.



విగ్రహ ప్రతిష్ట కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ,జనవరి22 ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన పర్వదిన వేడుకలను పురస్కరించుకుని మండలంలోని వింజమూరు గ్రామ మాజీ సర్పంచ్, వ్యాపారవేత్త కుమ్మరి రాములు మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులందరికి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని ప్రసిద్ధి గాంచిన ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ఆలయ అర్చకులు డీఎం రాఘవేందర్‌రావు కృషితో కార్మికులందరికి దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. అంతకుముందు ఆది ఆంజనేయస్వామి దేవాలయంలో జడ్పిటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బి.కృష్ణ, వ్యాపారవేత్త కుమ్మరి రాములు, స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆది ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో అడుగుల భజన కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల జనవరి 22 ప్రభాతవార్త:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను సోమవారం ఆయన హైదరాబాదులోని నివాసంలో కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అలంపూర్ అభివృద్ధి పై ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని ఆయన దృష్టికి తెచ్చారు. మాజీ ఎమ్మెల్యే సంపత్‌ను కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి మద్దిలేటి, ఎంపిటిసి నీలి లక్ష్మి శ్రీనివాసులు, సర్పంచ మధునాయుడు తదితరులు ఉన్నారు.



## టీబీ నివారణ, ఆడపిల్లల సంరక్షణపై కళాజాత



పజలను చైతన్య పరుస్తున్న కళాజాత బృందం

**గోపాలపేట,జనవరి 22,ప్రభాతవార్త:** టీబీ నివారణ ఆడపిల్లల సంరక్షణపై తెలంగాణ సాంస్కృతిక బృందం కళాజాత ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,డి ఎం హెచ్వో ఆదేశాల మేరకు సోమవారం గోపాలపేట,రేవల్లి మండల కేంద్రాల్లో తెలంగాణ సాంస్కృతిక కళాజాత బృందం ఆటపాటలతో ప్రజలకు చైతన్య పరిచారు.టీబి సోకినప్పుడు వచ్చే వ్యాధులు గురించి వివరించారు రెండు వారాలు జ్వరం దగ్గు ఉంటే వెంటనే సంబంధిత ఆసుపత్రులకు వెళ్లి చూయించుకోవాలని తెలిపారు.టీబీ నిర్ధారణ అవుతే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడాలని చెప్పారు.నిశ్చయ యోజన పథకం కింద రోగికి పోషక ఆహారాల కోసం రోగి అకౌంట్లో 500 రూపాయలు జమ చేస్తుందని తెలిపారు.అదేవిధంగా ఆడపిల్లల నిష్పత్తిని పెంచేందుకు ప్రతి ఒక్కరుకృషి చేయాలని అన్నారు. ఆడపిల్లలను సంరక్షిద్దాం కాపాడుదాం అంటూ ఆట పాటలతో ప్రజలకు తెలంగాణ కళాజాత బృందం వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకుమారి కళాజాత బృందం సువర్ణ రాజు శివలింగం శ్రీనివాసులు కృష్ణయ్య రాధా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి

**ఇటిక్యాల జవనరి22 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో గల బిసి కురుబ కులస్తులకు మాదాసి మాదారి ఎస్సీ కులం సర్టిఫికెట్ ఇవ్వరాదని తాహసిల్దార్ నరేందర్‌కు ఆల్ ఇండియా వినతిపత్రం సమర్పించారు. బీసీ కురుబ కులస్తులకు ఎస్సీ కులం సర్టిఫికేట్ ఇస్తే నిజమైన ఎస్సి కులస్తులకు అన్యాయం జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.



## మామిళ్లపల్లి ఆలయ పాలక మండలి నోటిఫికేషన్ జారీ

**ఉప్పునుంతల,జనవరి 22 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్లపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయ పాలక మండలి కోసం నోటిఫికేషన్ జారీ చేసినట్లు దేవాదాయ శాఖ ఇఓ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఛైర్మన్‌తో పాటు పాలక మండలి కోసం 20 రోజుల్లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఈఓ పేర్కొన్నారు. ఛైర్మన్‌తో పాటు ఐదు మంది పాలక మండలి సభ్యులు 30 సంవతనరాల వయస్సు పైబడి ఉన్నవారు అర్హులని, దరఖాస్తు చేసుకునేవారు ఆధార్ కార్డులు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను సమర్పించాలని ఈఓ తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు మహబూబ్‌నగర్ దేవాదాయ శాఖ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. పాలక మండలి కోసం దరఖాస్తు చేసుకున్న వారిపై ఎటువంటి పోలీస్ కేసులు ఉండకూడదని, ఎలాంటి పోలీసు కేసులు లేకుండా ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని ఇఓ శ్రీనివాస్‌రావు తెలిపారు.

## మంత్రిని కలిసిన మాజీ ఎంపీ మంద

**ఇటిక్యాల జనవరి22 ప్రభాతవార్త:** హైదరాబాదులోని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ని సోమవారం మర్యాద పూర్వకంగా మాజీ ఎంపీ మంద జగన్నాథం కలిశారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గం బీసీ సంక్షేమ రవాణా శాఖ సమస్యలు పరిష్కారించాలని మంత్రి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించడం జరిగించది మాజీ ఎంపీ మంద తెలిపారు.

## స్వయంభూ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,జనవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోదీపూర్ గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ ఆంజనేయస్వామిని సోమవారం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయంలో కాసేపు ఉండి స్థానికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి సభ్యుడు విజయ భాస్కర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ, నాయకులు భీమ్‌రెడ్డి, మల్లయ్య యాదవ్, వింజమూరు సర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

**ఖిల్లాఘణపురం,జనవరి 22,ప్రభాతవార్త:** రాబోయే వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయ్ కుమార్ కోరారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీ కార్యదర్శులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్యంగా త్రాగునీటి ఇంకా ఏవీని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే కలెక్టర్ కు నివేదిక అందజేస్తామన్నారు.గ్రామాలతో పాటు తండాలలో ఎలాంటి సమస్యలు ఉన్న నివేదిక రూపంలో అందజేయాలనివాటి పరిష్కారం కోసం కలెక్టర్ కు నివేదికను పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ అధికారి విజయ్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి కుమార్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 24న పదవ తరగతి ప్రతిభా పరీక్ష

**కోయిల్‌కొండ,జనవరి22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఈనెల 24న మండల వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో విలేఖరులతో మాట్లాడుతూ ఉదయం ప్రతిభా పరీక్షలు, మధ్యాహ్నం ప్రేరణ తరగతులు ఉంటాయన్నారు. ఈ పరీక్షలకు వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు, వందేమాతరం రవిందర్ విచ్చేసి ప్రేరణ ఉపన్యాసం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని మండలంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల జడ్పీటిసి సభ్యుడు విజయ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బి.కృష్ణ,నాయకులు భీమిరెడ్డి, మండల విద్యాధికారి లక్ష్మణసింగ్ పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూత

**పెబ్బేరు,జనవరి22,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు ఎద్దుల సాయినాథ్ పుట్టిన రోజు వేడుకలను తన సతీమణి మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ నేతృత్వంలో సోమవారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అంబేద్కర్ కాలనీకి చెందిన లలిత అనే విద్యార్థిని ఇంటర్ ఫలి తాల్లో ఉత్తమ మార్కులు సంపాదించింది.విద్యార్థిని పై చదువుల కోసం ఎద్దుల సాయినాథ్ తన పుట్టిన రోజు సందర్భంగా రూ.10 వేలు,అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రం బాలస్వామి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యతులో విద్యార్థినిపై చదువుల కోసం ఎలాంటి సహాయానికైనా ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్,శివశంకర్,సిద్ది సురేష్,సిద్ది రాములు,భీష్మ,వసంత్ రావు,మరియు ఎద్దుల సాయినాథ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భవిష్యత్తుపై లక్ష్యం ఉండాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఎక్సైజ్ సీఐ ఏడు కొండలు పేర్కొన్నారు. సోమవారం తెల్కపల్లి మండలం లక్నవరం గ్రామంలో ద మిషన్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు ప్రేరణ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ సీఐ ఏడు కొండలు ముఖ్య అతిథిగా హజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఉత్తమ విద్య సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలన్నారు. ఏ కోర్సు చదువాలో నిర్ణయం తీసుకొని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందన్నారు. ద మిషన్ ఆధ్వర్యంలో యువత విద్యార్థుల ఉజ్వల భూషత్‌కు బాటలువేసేలా కృషిచేస్తున్న యువతారాన్ని ఆయన అభినందించారు. ప్రేరణ కార్యక్రమం ద మిషన్ స్టూడెంట్ నాగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గన్‌మెన్ ప్రభాకర్, లక్నవరం యువత విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బాధితునికి ఎల్‌ఓసీ కాపీ అందజేత

**భూత్పూర్,జనవరి 22,ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్న భూత్పూర్ మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు అమిస్తాపూర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహిమూద్ పాషకు సోమవారం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రు.2లక్షల చెక్కు ఎల్‌ఓసీ కాపీని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అందజేశారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు నరేందర్,వవన్‌కుమార్,మన్నాన్,ఆఫ్రోస్,ముస్తాఖ్ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**కొత్తకోట,జనవరి 22,ప్రభాతవార్త:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు,ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి,ప్రముఖ నేతలు పాల్గొన్నారు.అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు పారిజాతమ్మ,రాహుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు హరిన్ రెడ్డి,ఎంపీపీ గుంత మౌనిక, శివకేశవ రెడ్డి,మాజీ ఎంపీపీ జితేంద్రనాథ్ రెడ్డి,జిల్లా కార్యదర్శులు బోయజ్,కృష్ణారెడ్డి, పల్లె పాగు ప్రశాంత్,మిషేక్,వేముల శ్రీనివాస్ రెడ్డి,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, గొల్లబాబు,బిచుపల్లి,శివయాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

